ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
మంగళవారం
20 మే 2025


# విద్యా బోధనలో మార్పులు అవసరం

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** విద్యా బోధనలో మార్పులు అవసరమని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లిష్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు 5 రోజుల మండలస్థాయి శిక్షణలో భాగంగా మంగళవారం జైనథ్ మండల ఉపాధ్యాయులకు నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని పలు సూచనలు సలహాలు చేశారు. గుణాత్మక విద్య నైపుణ్యత శిక్షణా తరగతులు,వృత్యంతర శిక్షణను వినియోగించుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. రాష్ట్ర స్థాయిలో పొందిన శిక్షణను తరగతి గదికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందనే విషయాన్ని తెలియజేస్తూ ఉపాధ్యాయులంతా తరగతి గదికి నిత్య నూతనంగా వెళ్లాలని సూచించారు. విద్యార్థుల నమోదుతో పాటు గుణాత్మక విద్యలో సమూల మార్పులు తెచ్చి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. 24వ తేదీ వరకు సాగే ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్ల ద్వారా మండల లెవెల్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణలో ఉపాధ్యాయులు నేర్చుకున్న ప్రతిభా పాఠవాలను విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ ఏడాది అప్పర్ ప్రైమరీ స్కూల్ నుండే ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీనివాస్,సుజిత్ ఖాన్, ప్రోగ్రాం అధికారులు, రిసోర్స్ పర్సన్, తదితరులు పాల్గొన్నారు.



# ఎఫ్ఎల్ఎన్ అంశంపై శిక్షణ

**ఉద్యమ కెరటం, తాండూర్:** తాండూరు మండలంలోని ఎస్జీటీ, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంల కోసం ఫౌండేషన్‌లిటరసీ, న్యుమెరసీ అంశంపై కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం మండల కేంద్రంలోని విద్యా భారతి హై స్కూల్ లో తాండూర్ మండల విద్యాధికారి ఎస్ మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శిక్షణ 24వ తేదీ వరకు సాగుతుందన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు 61మంది ఉపాధ్యాయులకు 59 మంది సకాలంలో హాజరయ్యారు.






# హెచ్‌ఎంలకు శిక్షణ తరగతులు

**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం మండల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ తరగతులను ఎంఈఓ సునీత అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలలో చదవడం, రాయడం, వినడం, మాట్లాడడం వంటి భాషా నైపుణ్యాలను చతుర్విధ ప్రక్రియలైన గణిత సామర్థ్యాలను ప్రాథమిక స్థాయి నుండే పెంపొందించడానికి ఈ శిక్షణ తరగతులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఐదు రోజులు హాజరవుతారని అన్నారు. శిక్షణ తరగతుల్లో రిసోర్స్ పర్సన్స్ తెలిపిన వివరాలను తమ పాఠశాలల్లో వినియోగంలోకి తీసుకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్స్ తదితరులు ఉన్నారు.

# నూతన విధానంలో బోధన చేయాలి

## ఆర్జేడీ సత్యనారాయణ



**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** ఉపాధ్యాయులు నూతన విధానంలో భోధన చేయాలని ఆర్జేడీ సత్యనారాయణ అన్నారు. ఉపాధ్యాయులకు 5 రోజుల మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభించిన సందర్బంగా ఆయన సందర్శించి పలు సూచనలు సలహాలు చేశారు. ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలు, భోధన నైపుణ్యాలు, విషయ పరిజ్ఞానం, జీవన నైపుణ్యాల దృష్టి పెట్టాలని అన్నారు. ఉపాధ్యాయులంతా తరగతి గదికి నిత్య నూతనంగా వెళ్లాలని సూచించారు. విద్యార్థుల నమోదుతో పాటు గుణాత్మక విద్యలో సమూల మార్పులు తెచ్చి మండలానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భూమారెడ్డి, మిస్ కోఆర్డినేటర్ రాం అనిల్, ఆర్పీలు గంగాధర్, రాజ్ కూమర్, సంతోష్, రవీందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# నెలాఖరులోగా 4లక్షల ఇండ్లు

## రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు ● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఉద్యమ కెరటం, మంచిర్యాల :** బీఆర్ఎస్‌హయాంలో అన్యాక్రాంతానికి గురైన భూములను మళ్లీ తిరిగి పేదవారికి పంచుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పేదోళ్లకు భరోసా కల్పించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో జడ్పీ హైస్కూల్ లో నిర్వహించిన భూ భారతి కొత్త చట్టంపై అవగాహన సదస్సుకు చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల్లో సాగుచేస్తున్న రైతుల వివరాలు సర్వే చేయించి పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 'ఆధార్ కార్డు తరహా భూధార్ కార్డును తీసుకొని రావడం జరిగింది. సర్వే చేసి సర్వే మ్యాప్ ను పాస్ బుక్ లో పొందుపరుస్తాం. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను ఈ నెలాఖరు లోగా స్టార్ట్ చేస్తున్నం. రాబోయే సంవత్సరాల్లో 20 లక్షల ఇండ్లను కట్టిస్తాను. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..మాజీ సీఎం రాత్రికి రాత్రే భూ దందాలు చేయడానికే ధరణిచట్టాన్ని తీసుకొచ్చారన్నారు. కావాలనే కొంత మంది భూములను ప్రోహిబిట్ లో పెట్టి దందాలు చేశారన్నారు. ' కబ్జా కాలాన్ని తీసేసి యజమానుల నుండి దందాలు చేశారు. భూ దందాలలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా ఈ భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మల్బరీ సాగుకు చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ● కోళ్లమద్దిలో పట్టుపురుగుల కేంద్రం పరిశీలన

**ఉద్యమ కెరటం , గంభీరావుపేట :** మల్బరీ సాగుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామంలోని పట్టు పురుగుల పెంపకం కేంద్రంలోని ఆవరణ, మొక్కలు, బిల్డింగ్ మొత్తం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడాతూ కోళ్లమద్ది గ్రామంలోని పట్టు పురుగుల పెంపకం కేంద్రం వినియోగంలోకి వచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమి, చెట్లు అన్యాక్రానంతం కాకుండా చూడాలని సూచించారు. ముందుగా నీటి సౌకర్యం కోసం బోర్ వేయించాలని పేర్కొన్నారు. పట్టు పురుగుల పెంపకం కోసం సన్నద్ధం కావాలని, రైతులకు ఉపయోగపడేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి లత, అధికారులు లోకేష్, జగన్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ కిట్టు పంపిణీ



**ఉద్యమ కెరటం, దహెగాం:** దహెగాం మండలంలోని గెర్రే గ్రామ యువతకు మంగళవారం దహెగాం ఎస్ఐ విక్రమ్ వాలీబాల్ కిట్టు అందజేశారు. ఎస్ఐ మాట్లాడుతూ గ్రామీణ యువత అన్ని క్రీడల్లో రాణించాలన్నారు. గ్రామంలోని యువత పెడదారి పట్టవద్దని, మంచిగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. నకిలీ విత్తనాలు, కొత్త చట్టాలు, డయాల్ 100, సైబర్ నేరాలు గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఫెర్టిలైజర్ డీలర్లతో సమావేశం



**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి బానోత్ నాగరాజు అధ్యక్షతన మంగళవారం ఫెర్టిలైజర్ డీలర్లకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బెజ్జూర్ ఎస్సై ప్రవీణ్ హాజరై మాట్లాడారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని బిజీ త్రీ (గ్లై సిల్) పత్తి విత్తనాలను విక్రయిస్తే శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎరువుల దుకాణం యజమా నులకు హెచ్చరించారు. ఇతర పంటల విత్తనాలు నకిలీ అందించిన చర్యలు తప్పవన్నారు. మండల వ్యవసాయ అధికారి బానోత్ నాగరాజు మాట్లాడుతూ.. ఉన్నత అధికారుల ఆదేశాలతో ఈరోజు రైతు వేదికలు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు నకిలీ ఎరువులు విత్తనాలు విక్రయించినట్లు తమ విచారణలో నిర్ధారణ అయితే లైసెన్సలను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆన్‌లైన్‌బిల్లింగ్ ద్వారా రైతులకు ఎరువులను విత్తనాలను అందించాలన్నారు. రైతులకు ఏ సమస్య వచ్చినా తమను సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని చెరువుల దుకాణాల యజమానులు గ్రోమోర్ డీలర్లు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభం



**ఉద్యమ కెరటం, తాండూర్:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ శిక్షణ శిబిరం తాండూర్ లో మంగళవారం ప్రారంభమైంది. జిల్లా శిక్షకుడు ప్రదీప్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం తాండూర్ కు క్యాంప్ నిర్వహించే అవకాశం కల్పించగా వేసవి సెలవుల్లో ఈ శిబిరాన్ని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రారంభించారు. క్రికెట్ పై ఆసక్తి పెంచడంతో పాటు నైపుణ్యం గల ఆటగాళ్లను గుర్తించి వారికి ఆయా స్థాయిల్లో అవకాశాలు కల్పించడం కోసం శిబిరం ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. మండల క్రీడాకారులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో సిమెంట్ వికెట్, నెట్స్ అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించుకుని ఆట సాధన చేసే అవకాశాన్ని క్రీడాకారులు వినియోగించుకోవాలని నిర్వాహకుడు సంతోష్ కుమార్ సూచించారు.

# కొనుగోలు కేంద్రాల పరిశీలన



**ఉద్యమ కెరటం, తాండూర్:** మండలంలోని రేచిని, అచలాపూర్, తాండూర్ గ్రామాల్లో సహకార సంఘం తాండూర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాండూర్ తహసిల్దార్ జ్యోత్స్న మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళు వేగవంతం చేయాలని సహకార సంఘం సిబ్బందికి సూచించారు. తహసీల్దార్ వెంట గిర్ధావర్ ఎండీ ఏజాజుద్దీన్‌ఉన్నారు.

